క్లుప్తంగా

ఘనంగా దుర్గామాత శోభాయాత్ర



ఏటూరునాగారం : మండలంలోని సాయి బాబా ఆలయంలో దుర్గాదేవి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్గామాత శోభాయాత్రను నిర్వహించారు. రాజమండ్రి నుంచి కళాకారులతో నృత్యప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో గ్రామంలోని భక్తులు శోభాయాత్రలో పాల్గొని అమ్మవారికి నీరాజనాలను పలికారు. కొబ్బరికాయలు కొట్టి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ముళ్లకట్ట వద్ద అమ్మవారిని గోదావరిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మైనర్‌బాబు, వెంకట్రావు, యాదగిరి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



వాజేడు : బీజేపీ గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు, సొసైటీ డైరెక్టర్ కుర్సం కృష్ణమూర్తి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల బీజేపీలో కీలకంగా వ్యవహరించే కృష్ణమూర్తి కాంగ్రెస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చు కున్నారు. పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు దాట్ల వీర వెంకట సీతారామ రాజు, ఆదినారాయణ, సర్వేశ్వరావు, సొసైటీ ఉపాధ్యక్షుడు జగన్నాథరాజు, రమేష్, సాయి కళ్యాణ్, సంజీవ, యేసు తదితరులున్నారు.

గ్యాస్ సిలిండర్ల లారీ బోల్తా

ములుగు రూరల్ : ఖాళీ గ్యాస్ సిలిండర్లతో వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు మల్లంపల్లి కెనాల్ వద్ద బోల్తాపడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఖాళీ సిలిండర్లు కావడంతో పెను ప్రమాదం తప్పింది. ములుగు నుంచి హనుమకొండ వైపు వెళ్తున్న లారీ మల్లంపల్లి కెనాల్ వద్ద జాతీయ రహదారిపై అదుపుతప్పి పడిపోయిన ఘటనలో డ్రైవర్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు. రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో కొంత సమయం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి బోల్తాపడిన లారీని తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి



మాట్లాడుతున్న మారం సుమన్‌రెడ్డి

ములుగు రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్‌రెడ్డి అన్నారు. ఆదివారం గట్టమ్మ ఆలయం వద్ద నిర్వహించిన యూత్ కాంగ్రెస్ నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థులతో ప్రచారం చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలని అన్నారు. అవకాశం ఉన్నచోట యూత్ కాంగ్రెస్ నాయకులు పోటీలో పార్టీ నిర్ణయం మేరకు పోటీచేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఫ్రజల్, కాసర్ల రాజు, మహేందర్, రమేష్, రామకృష్ణ, రాజ్‌కుమార్, అరవింద్ పాల్గొన్నారు.

వర్తకసంఘం అధ్యక్షుడిగా తిరుపతి గౌడ్



చిట్యాల: మండల కేంద్రంలోని గణేశ్ వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని కమిటీ సభ్యులు ఆదివారం నియమించారు. అధ్యక్షుడిగా గుర్రపు తిరుపతిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా చింతకింది శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా తాటిపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా క్యాతం రాజు, మైదం శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా వీణవంక శ్రీదేవి, కోశాధికారి చిలగాని నాగరాజు, ముఖ్య సలహాదారులుగా కోక్కుల రాములు, పాండ్రాల వీరస్వామి, అడిట్ సభ్యులుగా శృంగారపు రంగాచారి, సామల రమేష్, కార్యవర్గ సభ్యులుగా వల్లాల ప్రవీణ్, పట్టెం రాజు, కుమ్మరి నరేష్, ఉయ్యాల రమేష్, చిలుముల రాజేందర్‌లను ఎన్నుకున్నారు.

నిర్మించారు.. వదిలేశారు

- నిరుపయోగంగా స్వచ్ఛభారత్ మరుగుదొడ్లు
- సౌకర్యాలు కల్పించకపోవడంతో తాళాలకే పరిమితం

వాజేడు : బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధానికి స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా నిర్మించిన సామూహిక మరుగుదొడ్లు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో వీటిని నిర్మించారు. మరుగుదొడ్లను ఉపయోగించు కోవడానికి కల్పించాల్సిన సౌకర్యాలను కల్పించకపోవడంతో అవి తాళాలకే పరిమిత మవుతున్నాయి. ఇంటి ఆవరణలో సొంత మరుగుదొడ్లు లేని వారు, ఇతర గ్రామాల నుంచి వివిధ పనులపై వచ్చే వారు ఉపయోగించుకోవడానికి వీటిని నిర్మించారు. కానీ నిర్మించిన నాటి నుంచి నేటి వరకు తాళాలను తీసిన పాపాన పోలేదు. వాజేడు మండలంలోని నాగారం, చెరుకూరు, పేరూరు, కొంగాల, చీకుపల్లి గ్రామ పంచాయతీల్లో వీటిని నిర్మించారు.



చెరుకూరులో సామూహిక మరుగుదొడ్లు



జగన్నాథపురంలో తాళాలు వేసి ఉన్న మరుగుదొడ్లు

చీకుపల్లిలో బొగత జలపాతం సమీపంలో నిర్మించగా కొంగాల గ్రామపంచాయతీలో జగన్నాథపురం జంక్షన్ వద్ద వాజేడులో స్థానిక సబ్‌స్టేషన్ దగ్గర, చెరుకూరులో హైవే పక్కన ఒక్కొక్క దానికి రెండు గదులతో నిర్మించారు. వీటి ఆలనాపాలన చూడకపోవడంతో ఉపయోగంలోకి రావడం లేదు. ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి రూ 1.90 లక్షల ఖర్చు చేయగా మొత్తం ఐదింటికి రూ 9.45 లక్షలు ఖర్చు చేశారు.

అందుబాటులో లేని నీరు

స్వచ్ఛభారత్ మిషన్ మరుగుదొడ్ల వద్ద 24 గంటలు తాళాలు తీసి, నీటిని అందుబాటులో ఉంచాల్సి ఉంది. మరుగుదొడ్ల తలుపులకు తాళాలు వేసి ఉండటంతో పాటు నీటిని అందుబాటులో ఉంచడం లేదు. బహిర్భూమికి వెళ్లే వారి బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయకుండా వీటిని ఉపయోగించు కోవాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు నిధులు మంజూరు చేసి నిర్మాణాలు జరిపించినా నేటి వరకు వీటిని ఉప యోగించడం లేదు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చి మరుగుదొడ్లు ఉపయోగంలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

డైలీ వేజ్ వర్కర్లను పర్మనెంట్ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ.దావూద్

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండీ.దావూద్

ఏటూరునాగారం : గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లను పర్మనెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండీ. దావూద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని డైలీవేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె 24వ రోజుకు చేరగా ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం దావూద్ మాట్లాడుతూ డైలీవేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేపట్టి 24 రోజులు అవుతున్నా కూడా ఐటీడీఏ అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. కలెక్టర్ గెజిట్ ప్రకారం మరికొంత మందికి ఔట్‌సోర్సింగ్ పేరుతో జీఓ నంబర్ 64 అమలు చేస్తున్నారని ఆరోపించారు.

సీటు ఎవరికి దక్కునో?

- బీసీలకు కేటాయించిన జెడ్పీటీసీ
- నేతల చుట్టు ఆశావహులు

వాజేడు : స్థానిక జెడ్పీటీసీ సీటు రిజర్వేషన్లలో భాగంగా బీసీలకు కేటాయించడంతో పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు నేతల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారు. తనకంటే తనకు కేటాయించాలని కోరుతూ అభ్యర్థన పత్రాలను అందజేస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లో పాటు సీపీఎం, సీపీఐ కూడా పోటీలో దిగే అవకాశాలు ఉన్నారు. కాగా ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల మధ్యనే ఉండే అవకాశం ఉంది. కాంగ్రెస్ నుంచి పోటీ చేయడానికి చాలా మంది తమ అభ్యర్థన పత్రాలను ఇస్తున్నట్లు సమాచారం. బీఆర్‌ఎస్ నుంచి కూడా ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేయడానికి ముందుకు వస్తుండటంతో నేతలకు తలనొప్పిగా మారింది. కాంగ్రెస్ నుంచి జెడ్పీటీసీగా పోటీ చేయడానికి మండల నాయకులతో పాటు వెంకటాపురం(కె) నుంచి కూడా ఇద్దరు నాయకులు సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ సారి వాజేడు మండలం నుంచి జెడ్పీటీసీగా గెలిచిన అభ్యర్థికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పదవి వచ్చే అవకాశం ఉండటంతో సీటు కోసం ఎక్కువగా పోటీ ఉన్నట్లు తెలుస్తుంది. ఇరు పార్టీల మనసులో వైస్‌చైర్మన్ పదవిని తెచ్చుకోవాలనే ఆలోచన ఉన్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి. ఆ క్రమంలోనే గెలిచే అభ్యర్థులకే సీటు కేటాయించాలని ఇరు పార్టీల నాయకులు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ నుంచి సుమారు 11 మంది వరకు సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. బీఆర్‌ఎస్ నుంచి నలుగు ప్రయత్నాలు చేస్తుండగా ధర్మవరం గ్రామానికి చెందిన ఒక నేతకు జెడ్పీటీసీగా పోటీ చేయడానికి పార్టీ నుంచి సానుకూలత లభించినట్లు తెలుస్తుంది. కాగా ఎలాగైనా జెడ్పీటీసీగా పోటీ చేసి విజయం సాధించాలనే ఆలోచనతో కమ్యూనిస్టు పార్టీలు ఉన్నట్లు సమాచారం. పోటీ చేయడానికి అధికార పార్టీ నుంచి ఎక్కువ మంది అభ్యర్థులు ముందుకు వస్తుండటంతో భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు శనివారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. ఏది ఏమైనా జెడ్పీటీసీగా గెలిసిన వ్యక్తికి వైస్‌చైర్మన్ పదవి వరించే అవకాశం ఉండటంతో ప్రజలకు తెలిసిన వ్యక్తి కావడంతో పాటు ఎన్నికల్లో డబ్బులు ఖర్చు చేసే వ్యక్తి అయితే బాగుంటుందనే కోణంలో నేతలు ప్రయత్నాలను చేయడంతో పాటు అలాంటి వ్యక్తికే సీటు ఖరారుచేసే అవకాశాలు ఉన్నాయి.

విజేందర్ మృతి సీపీఐకి తీరని లోటు



నివాళులర్పిస్తున్న నాయకులు

భూపాలపల్లి అర్బన్: సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మదిగాని విజేందర్ మృతి పార్టీకి తీరనిలోటని పార్టీ పట్టణ కార్యదర్శి సొత్కు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్‌లో బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం సీపీఐ నాయకులు పరామర్శించారు. విజేందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శంకర్, చంద్రమౌళి, పోషం, జోసఫ్, పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మల్హర్: మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సైలు నరేశ్, రజన్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ గేట్లు ఎత్తిన నేపథ్యంలో తాడిచర్ల–ఖమ్మపల్లి మానేరులో ప్రవాహం పెరుగుతుందని తెలిపారు. తాడిచర్ల నుంచి కొండంపేట పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చేపల వేటగాళ్లు, గొర్ల కాపరులు ఎవరు మానేరు ప్రాతంలోకి వెళ్లొద్దని హెచ్చరించారు.

బీసీలకే ప్రాధాన్యం ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కాళేశ్వరం: వచ్చే స్థానిక ఎన్నికల్లో నిజమైన బీసీ కులస్తులకే కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యం ఇవ్వాలని ఆ పార్టీ బీసీ నాయకులు ఆదివారం మండల అధ్యక్షుడు అక్బర్‌ఖాన్‌కు మహదేవపూర్‌లో వినతిపత్రం అందజేశారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీసీలు కాని వారు బీసీలుగా చలామని అవుతున్నారని, వారిని గుర్తించి అసలైన బీసీలకు టిక్కెట్లు వచ్చే లాగా చూడాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జగదీశ్వర్, సంతోష్, రాఘవేంద్ర, నాగరాజు, హరీష్, ఉన్నారు.

సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్

వెంకటాపురం(ఎం): స్థానిక ఎన్నికల్లో పాలకులకు బుద్ధి చెప్పే విధంగా కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన ఏఐటీయూసీ మండల సమావేశానికి బండి నర్సయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రవీందర్ హాజరై మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో కార్మికవర్గం సత్తా చాటాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు కొక్కుల రాజేందర్, సమ్మయ్య, తోట సంపత్, రమేష్, శోభ, సారయ్య, నవీన్, మధుకర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి



చిట్యాల : బాకీ కార్డును చూపిస్తున్న గండ్ర జ్యోతి



భూపాలపల్లి రూరల్: గోర్లవీడులో..

- జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

చిట్యాల: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి కోరారు. ఆదివారం మండలంలోని చల్లగరిగ, జూకల్ గ్రామాల్లో గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను ప్రజలకు రావాల్సిన బాకీ గురించి గట్టిగ అడగాలని అన్నారు. ప్రతిపక్ష హోదాలో ప్రజల తరుపున పోరాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్‌గౌడ్, తిరుపతి, నవీన్, అశోక్‌రెడ్డి, రబ్బాని, నాగరాజు, రాజు, మహేందర్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ.. భూపాలపల్లి మండలంలోని గోర్లవీడు గ్రామంలో పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలకు ఎంత బాకీ పడ్డారో తెలియజేస్తూ బాకీ కార్డులను పంపిణీ చేశారు. పార్టీ నాయకులు మండల రవీందర్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, బోనగాని రమేశ్ గౌడ్, కొటం లక్ష్మయ్య, బండి శ్రీనివాస్, తిరుపతి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

ఎస్ఎస్‌తాడ్వాయి : మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన వాణిజ్య వ్యాపారవేత్త, రైస్ మిల్లు యజమాని కాడారి సమ్మిరెడ్డి, మల్లారెడ్డిల తండ్రి వెంకట్‌రెడ్డి ఇటీవలే మృతి చెందగా ఆదివారం ఆయన కుటుంబాన్ని జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కల్యాణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, మేడారం జాతర చైర్మన్ లచ్చు పటేల్, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, గౌరవ మండల అధ్యక్షుడు అనంతరెడ్డిలు పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వర్‌రావు, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్, పీఏసీఎస్ డైరెక్టర్ యానాల సిద్ధిరెడ్డి, నాయకులు తండాల శ్రీనివాస్, గంట సాయిరెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కన్నాయిగూడెం : మూడు నెలల క్రితం జీడిమెట్లలోని కుత్బుల్లాపూర్‌కు చెందిన మల్లె శ్రీకాంత్ అనే బాలుడు పోలియో బారిన పడ్డాడు. చిన్నవయసులోనే మంచానికే పరిమితం కావడంతో కుటుంబ సభ్యులు ఎన్నో డబ్బులు పెట్టి వైద్యం చేయించినా ఫలితం లేకుండా పోయింది. తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ కుటంబాన్ని పోషించుకుంటున్న నిరుపేద కుటుంబం బాలుడికి వైద్యం చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లికి చెందిన సహాయ నిధి గ్రూపు సభ్యులు ముందుకొచ్చి బాలుడికి రూ.7 వేలను అందించారు. డబ్బులను ఆదివారం సహాయనిధి సభ్యుడు వల్లెపు దేవేందర్ బాలుడికి అందజేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు

ములుగు రూరల్ : జిల్లా కేంద్రంలోని అరవింద విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో 2003–04 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను కలుసుకొని వారిని శాలువాలతో సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఒక్కచోట చేరుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పదో తరగతి బ్యాచ్‌కు సంబంధించిన మిత్రుల కుటుంబాలను ఆపద సమయంలో ఆదుకునేందుకు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కందాల రమేశ్, చల్లా భాస్కర్‌రెడ్డి, లింగమూర్తి, కొత్తపల్లి పోషన్న, హమీద్, పూర్వ విద్యార్థులు ఆంగోత్ రాజ్‌కుమార్, యాసం విక్రమ్, జలంధర్, రాకేష్, అన్నం మోహన్, సురేందర్, శివాజీ, రాజ్‌కుమార్, భరత్, రాజన్న, స్వాతి, హరిత, భవాని, జ్యోతి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి

- జిల్లా కార్యవాహ్ బుర్ర సదయ్య

చిట్యాల: ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని జిల్లా కార్యవాహ్ బుర్ర సదయ్య అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఆర్‌ఎస్‌ఎస్ చిట్యాల ఖండ ఆధ్వర్యంలో స్వయం సేవకులు పద సంచలనం రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బుర్ర సదయ్య హాజరై మాట్లాడుతూ.. దేశం కోసం, ధర్మం కోసం మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. 1925వ సంవత్సరంలో దసరా పండుగ సందర్భంగా బలిరాం హెడ్గేవర్ దేశంలో ఐక్యత కోసం, వ్యక్తి నిర్మాణ కోసం ఆర్‌ఎస్‌ఎస్‌ను స్థాపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఖండ సంఘచాలక్ కనుకుల లక్ష్మారెడ్డి, ఖండ కార్యవాహ కోడూరి రాజు పాల్గొన్నారు.



చిట్యాల : పద సంచలనం చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ స్వయం సేవకులు




కాటారంలో..

కాటారం: మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవ సంఘం ఆధ్వర్యంలో పద సంచలనం నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రారంభించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవకులు గణవేశ ధరించి కాషాయ ధ్వజాన్ని చేత పట్టుకొని మండల కేంద్రం పుర వీధుల్లో నినాదాలు ఇస్తూ పదసంచలనం చేపట్టారు. కాటారం, మహదేవపూర్, మల్హర్, పలిమెల మండలాలకు సంబంధించిన స్వయం సేవకులు పదసంచలనంలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప ఆలయంలో సమావేశం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా విభాగ్ ప్రచారక్ విగ్నేశ్వర్ జి పాల్గొని స్వయం సేవకులకు దిశానిర్దేశం చేశారు. బీజేపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, విశ్వహిందూ పరిషత్ ప్రముకులు శంకరయ్య, రమేశ్‌బాబు, శ్రీనివాస్‌రెడ్డి, రవి, గౌరోజు సదానందం, రంజిత్, రాజేశ్, ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలో కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అభిమానులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చిర్ర మహేష్, కొలుగూరి తిరుపతి, అయ్యప్ప, చిందెం భాస్కర్, గోల్కొండ మల్లయ్య, మహేందర్, శేఖర్, భిక్షపతి పాల్గొన్నారు.

మల్హర్: మండలం కేంద్రం తాడిచర్ల హనుమాన్ సెంటర్ మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించి అన్నదానం చేశారు. యూత్ నాయకులు బండి రణధీర్, కాకా అభిమానులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాటారం : అన్నదానం చేస్తున్న అభిమానులు

కాటారం: కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను కాటారం, మహాముత్తారం మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. కాకా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాటారం ప్రధాన కూడలిలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిర్ర మహేశ్, కొలుగూరి తిరుపతి, అయ్యప్ప, చిందెం భాస్కర్, గోల్కొండ మల్లయ్య, మహేందర్, పాల్గొన్నారు.



మల్హర్‌లో..